# గుమ్మడిదల మండల వ్యాప్తంగా డంపింగ్ యార్డ్ నిర్మాణానికి వ్యతిరేకంగా ఆందోళనలు

## గుమ్మడిదలలో ఉద్రిక్తత - డంప్ యార్డ్ పనులు ఆపాలని సెల్ టవర్ ఎక్కి హల్చల్ చేసిన యువకులు

## డంపింగ్ యార్డ్‌కు నిరసనగా అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం

**- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో నిరసన**
**- సంఘీభావం తెలిపిన నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి**

**గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్ :** సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం ప్యారా నగర్‌లో ప్రభుత్వం డంపింగ్ యార్డ్‌ను ఏర్పాటు చేయడాని నిరసిస్తూ బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో అఖిలపక్ష నాయకులు గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని అంబేద్కర్ చౌరస్తాలో సమావేశమై డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ శాసనసభ్యురాలు ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి పాల్గొని ప్రజలకు సంఘీభావం తెలిపారు. డంపింగ్ యార్డ్ ఏర్పాటును తక్షణమే రద్దు చేయాలని కాంగ్రెస్



ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజల నిరసనకు విరుద్ధంగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవడం దారుణమని, ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ఈ ప్రాజెక్టును వెనక్కి తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల అఖిలపక్ష నాయకులు యువజన సంఘాల నాయకులు



మండలంలోని యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్యారానగర్ పంచాయతీ కలెక్టర్ ఆఫీస్ వరకు

**ప్యారానగర్ లో ప్రభుత్వ డంపింగ్ యార్డ్ ను నిలిపి వేయాలి: బీఆర్ఎస్ నాయకుల వినతిపత్రం**
**బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు చింత ప్రభాకర్ సునీత లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో కలెక్టర్ కి డంపు యార్డ్ ఆపాలని వినతి**
**పనులు అపకపోతే మరో లగచర్ల పోరాటం చేస్తాం**
**పట్నం కంపుతో పల్లెల్ని పాడుచేస్తారా: బిఆర్ఎస్ నాయకులు వెంకటేష్ గౌడ్ గోవర్ధన రెడ్డి, కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి**



**గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ :** గుమ్మడిదల మండలం ప్యారా నగర్ లో సర్వేనెంబర్ 40, 41 లో జీహెచ్ఎంసీ నిర్మిస్తున్న డంపింగ్ యార్డును ఆపివేయాలని గ్రామ ప్రజలు ఆందోళన చేస్తుంటే వందలాది పోలీసులతో గ్రామాన్ని దిగ్బంధనం చేసి ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని, ప్యారా నగర్ ను మరో లగచర్ల చేస్తారా అంటూ నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి ఆరోపించారు. గురువారం బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు చింతా ప్రభాకర్ ఆధ్వర్యంలో కలెక్టర్ వల్లూరు క్రాంతికి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సునీతా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ%ా% పచ్చని ప్రకృతి అడవి మధ్యలో ఉన్న ప్యారా నగర్ లో జీహెచ్ఎంసీ 151 ఎకరాలలో డంపింగ్ యార్డు నిర్మించడం అంటే ప్రకృతిని ధ్వంసం చేయడమే అని ఆరోపించారు. రాత్రికి రాత్రి రైతులకు సమాచారం ఇవ్వకుండా వందలాది మంది పోలీసు బలగాలతో గ్రామంలో ప్రవేశించిన వందలాది లారీలతో డంపింగ్ యార్డు నిర్మాణానికి రావడం పోలీసులు పహారా కావడంతో ఆ గ్రామ ప్రజలు తీవ్ర భయాందోళనలతో గడిపారన్నారు. రాష్ట్రంలో ఎన్నికల కోడ్ ఉండగా నిర్మాణాలు ఎలా చేస్తారని ప్రశ్నించారు. ప్యారానగర్ గ్రామ ప్రజలు ఆ భూమిలో వరి, కూరగాయలు సాగు చేస్తూ జీవనం సాగిస్తున్నారని, ప్రశాంతంగా ఉన్న అడవిని కాలుష్యం చేసేందుకు సంగారెడ్డి జిల్లాలో జీహెచ్ఎంసీ డంపింగ్ యార్డు ఎందుకు నిర్మిస్తారని ప్రశ్నించారు. రైతులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా రాత్రిలో పనులు చేయడమేంటని, రైతులకు బీఆర్ఎస్ అండగా ఉంటుందన్నారు. డంపింగ్ యార్డు ఏర్పాటు చేయడం వల్ల ప్రకృతి కాలుష్యమయం గా మారుతుందని, మరో జవహర్ నగర్ అవుతుందన్నారు. వెంటనే ప్రభుత్వం డంపింగ్ నిర్మాణాన్ని ఆపివేసి పనులు వద్దని ఆపిన రైతులపై పెట్టిన కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. డంపింగ్ యార్డు నిర్మాణం ఆపకుంటే బీఆర్ఎస్ అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, గుమ్మడిదల బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం**

సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం ప్యారా నగర్‌లో



ప్రభుత్వం డంపింగ్ యార్డ్‌ను ఏర్పాటు చేయడాని నిరసిస్తూ బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో అఖిలపక్ష నాయకులు గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని అంబేద్కర్ చౌరస్తాలో సమావేశమై డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ప్యారానగర్ సర్వే నెంబర్ 40 %ఽ% 41 లో నూతనంగా నిర్మిస్తున్న జిహెచ్ఎంసి డంపింగ్ యార్డు నిర్మాణం వెంటనే నిలిపి వేయాలని బి.ఆర్.ఏస్ పార్టీ తరుపున డిస్ట్రిక్ట్ రెవెన్యూ ఆఫీసర్ సుజాత రాణి కి వినతి పత్రం అందచేసిన నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మ రెడ్డి, సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్, బి.ఆర్.ఏస్ రాష్ట్ర నాయకులు ఆదర్శ్ రెడ్డి, పటాన్ చేరు బిఆర్ఏస్ నియోజకవర్గ నాయకులు. అనంతరం వారు సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ప్యారా నగర్ పరిసర ప్రాంతం సర్వే నెంబర్ 40 41 లో 750 ఎకరాల భూమిలోని 150 ఎకరాల మిగుల భూమిలో జిహెచ్ఎంసి డంపింగ్ యార్డు కేటియించడం జరిగింది. కానీ అక్కడ రైతులు ఆ భూమి వారిది అని పంట సాగు చేస్తున్నామని వారి భూమి సర్వే చేసి సరిహద్దులు చూపాలని కోర్టు కు వెళ్ళి రిట్ పిటిషన్ నెంబర్ 35187/2024 ధాకలు చేయడం జరిగింది. స్టే ఆర్డర్ ఉన్నాక డంపింగ్ యార్డు పనులు ప్రారంభించడం కోర్టు ధిక్కారం అవుతుంది. కనుక పనులు వెంటనే నిలిపి వేయాలని కొరుతున్నాము. హైదరాబాదు లో సేకరించిన చెత్త మొత్తం ప్యారానగర్ కు తరలించి పచ్చని పొలాల మధ్య డంపింగ్ యార్డు పనులు ప్రారంభించడం బిఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నది. ప్రజా అభిప్రాయని వ్యతిరేకంగా మరియు కోర్టు స్టే ఆర్డర్ ఉన్నందున డంపింగ్ యార్డు నిర్మాణ పనులు వెంటేనే నిలిపివేయాలసిందిగా బిఆర్ఎస్ పార్టీ తరుపున కోరుచున్నము. రేపటి నుంచి బీఆర్ఎస్ పార్టీ తరుపున భవిష్యత్ కార్యాచరణ ప్రకటించి డంపింగ్ యార్డు నిర్మాణ పనులు ఆపే వరకు పోరాటం ఉధృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమం లో పటన్చేరు నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు తొంట అంజయ్య బాల్ రెడ్డి,ఆదర్శ రెడ్డి,వెంకటేష్ గౌడ్, గోవర్ధన్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి రాజేష్, వివిధ పార్టీల అఖిలపక్ష నాయకులు, యువజన సంఘాల నాయకులు, మండలంలోని యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## డంప్ యార్డ్ ఏర్పాటు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి మెదక్ ఎంపీ రఘునందన్ రావు డిమాండ్

**గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్ :** సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల అటవీ ప్రాంతంలో కు చెందిన డంప్‌యార్డ్ ఏర్పాటు నిర్ణయాని ఉప సంహరించుకోవాలని మెదక్ ఎంపీ రఘునందన్ రావు డిమాండ్ చేశారు. రామచంద్రాపురంలో బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నల్లవల్లి అటవీ ప్రాంతంలోని 152 ఎకరాలు డంపు యార్డు ఏర్పాటు చేయడం సరికాదని చెప్పారు. గుమ్మడిదల మండలంలో ఉన్న ప్రజా ప్రతినిధులను పార్టీ నాయకులను అక్రమ అరెస్టులు ప్రజలను భయభ్రాంతులను గురిచేసి డంపింగ్ యార్డ్ పనులను చేపడితే పార్లమెంట్ సమావేశం వదులుకొని ప్యారానగర్ కు రావాల్సి వస్తుందని వెంటనే ప్రభుత్వం వందలాదిగా పోలీస్ సిబ్బందిని వెంటనే వేనుకకు వినిపించుకోవాలని లేదంటే మరో పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి బిజెపి నాయకులు పాల్గొన్నారు.



## శాంతియుత ర్యాలీని అడ్డుకోవడం ఏమిటి?

**మంభాపూర్ యువకులు ఆగ్రహం**





**గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్ :** సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం గుమ్మడిదల మండలం మంబాపూర్ గ్రామం లో డంపింగ్ యార్డ్ కు వ్యతిరేకంగా గ్రామ మాజీ సర్పంచ్ కంజర్ల శ్రీనివాస్, తలారి దయానంద్ ఆద్వర్యంలో గ్రామస్తులు నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆందోళన చేపట్టిన ర్యాలీని పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పోలీసులతో వాగ్వాదానికి దిగారు. గ్రామస్తులు శాంతియుతంగా ర్యాలీని చచేపడితే పోలీసులు అడ్డుకోవడం ఏంటని గ్రామస్తులు ప్రశ్నించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ దయానంద్ మాట్లాడుతూ హైదరాబాదులో ఉన్న చెత్తనంతా తీసుకొచ్చి మా పల్లెల్లో గ్రామాలను నాశనం చేస్తే చూస్తూ ఊరుకోవాలా ప్రజాభిప్రాయం లేకుండా ఏర్పాటు చేయడం సరైన పద్ధతి కాదని శాంతియుతంగా మా నిరసన కార్యక్రమాన్ని చేపట్టడాని అడుక్కోవడం ఏంటని ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికి నిరసన తెలిపే హక్కు ఉందని మా హక్కులను కాలరాయొద్దని ప్రశ్నించారు ఈ కార్యక్రమం లో మంబాపూర్ గ్రామ యువకులు పాల్గొన్నారు.

## నల్లవల్లి గ్రామంలో నిరసన






**గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్ :** సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం గుమ్మడిదల మండలం నల్లవల్లి గ్రామస్తులు ఆందోళన బాట పట్టారు. గురువారం ఉదయం నుంచి పెద్ద ఎత్తున గ్రామస్తులు గ్రామంలోని రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. డంప్ యాడ్ వద్దంటూ గ్రామస్తులు ముక్తకంఠంతో ఖండించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. గుమ్మడిదల మండలంలో స్వచ్ఛందంగా విద్యా, వ్యాపార వాణిజ్య సంస్థలు బంద్ పాటిస్తున్నారు.

## గ్రామాన్ని కాపాడాలంటూ టవర్ ఎక్కిన యువకులు

**నల్లవల్లి గ్రామ యువకులు సెల్ టవర్ ఎక్కడంతో ఉద్రిక్త వాతావరణం**





**గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్ :** సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం గుమ్మడిద మండలం నల్లవల్లి గ్రామంలోని ముగ్గురు యువకులు టవర్ ఎక్కారు ఆందోళన చేస్తున్నారు. గ్రామానికి చెందిన రామకృష్ణ మాట్లాడుతూ. డంపింగ్ యార్డ్ ను వెంటనే రద్దు చేయాలి లేని లేనిపక్షంలో టవర్ మీద నుండి దూకి ఆత్మహత్య చేసుకోవటానికి సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. దీంతో గ్రామంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ సంఘటన. విషయం తెలుసుకున్న పోలిసులు నాయకులు సముదాయించి కిందికి దింపారు దీనితో మా పోరాటం ఆగదని డంపింగ్ యార్డ్ నిర్మాణాన్ని అవ్వకపోతే మరో లగ్చర్ల పోరాటంలో మా నిరసన కార్యక్రమాన్ని కొనసాగిస్తామని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.

## పోలీసులతో బీజేపీ నాయకుల వాగ్వాదం

**డంపింగ్ యార్డ్ వ్యతిరేకంగా గుమ్మడిదల లో నిరసన తెలిపిన బిజెపి నాయకుల అరెస్ట్**





**గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్ :** సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం గుమ్మడిదలలో నిరసన తెలిపిన బీజేపీ నాయకుల ను గురు వారం పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా జిన్నారం మండలం బీజేపీ అధ్యక్షుడు కొత్త కాపు జగన్ రెడ్డి మాట్లాడుతూ ఉదయం నుంచి అల్పాహారం కూడా ఇవ్వలేదంటూ ఆయన ఆసనం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, మండల అధ్యక్షుడు ఐలయ్య ఉదయ్ కుమార్,అశోక్ రెడ్డి,గోవర్ధన్ గౌడ్, పోలీసులు, తదితరులు ఉన్నారు.

